- జేఈఈ దరఖాస్తులకు 4 వరకు గడువు
- ఈఎంఆర్ఐకు కొవిడ్ వారియర్ అవార్డు
- రెండో త్రైమాసికంలో 7.6 శాతానికి జీడీపీ
- హాటెస్ట్ ఇయర్‌గా 2023 : డబ్ల్యూఎంవో
- ఒడిశాలో అరుదైన నల్ల చిరుతల గుర్తింపు

- లోపలి పేజీల్లో..



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA




టాటా టెక్నాలజీస్ బంపర్ లిస్టింగ్

తొలిరోజే రాకెట్‌లా దూసుకెళ్లిన షేరు

163 శాతం భారీ ప్రీమియంతో ముగింపు

› 9


శుక్రవారం FRIDAY 1.12.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 10+8/12 Pages: 10 +8/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 156 ‖ వెల (Price) రూ.6.50 | చవితి


శుక్రవారం, సూర్యోదయం: 6-30, సూర్యాస్తమయం: 5-40. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ ఋతువు కార్తీక మాసం కృష్ణ పక్షం తిథి: చవితి పగలు 3-32 వరకు. నక్షత్రం: పునర్వసు సాయంత్రం 4-40 వరకు. వర్జ్యం: రాత్రి 1-26 నుంచి రాత్రి 3-11 వరకు. రాహుకాలం: ఉదయం 10-41 నుంచి పగలు 12-04 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-44 నుంచి ఉదయం 9-28 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-27 నుంచి పగలు 1-11 వరకు. అమృతకాలం: పగలు 2-06 నుంచి పగలు 3-49 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో సాయంత్రం 5 గంటల తర్వాత క్యూలైన్లలో వేచి ఉన్న ఓటర్లు

# 70 సీట్లు మావే

## హ్యాట్రిక్ కొడుతున్నం

- బీఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహం కోల్పోవద్దు
- పోలింగ్ జరుగుతుంటే ఎగ్జిట్‌పోల్స్ ఎలా ఇస్తారు?
- 200 మందితో మాట్లాడి రిజల్ట్ ఎలా చెప్తారు?
- 2018 ఎగ్జిట్‌పోల్స్‌లో ఒక్కటే కరెక్ట్.. అన్నీ తప్పే
- అంచనాలు తప్పయితే 3న క్షమాపణ చెప్తారా?
- సోషల్‌మీడియాలో శ్రుతిమించిన ఫేక్ ప్రచారం
- మీడియా సమావేశంలో మంత్రి కేటీఆర్



చింతమడకలో ఓటేసి పోలింగ్ బూత్ నుంచి బయటకు వస్తున్న సీఎం కేసీఆర్‌తో కరచాలనానికి క్యూలైన్ల నుంచి ఉత్సాహం చూపుతున్న మహిళలు

**ఎగ్జిట్‌పోల్స్‌ను చూసి కంగారు పడాల్సిన అవసరం లేదు. గతంలో 5 జాతీయ మీడియా సంస్థలు సర్వే చేస్తే.. అందులో ఒక్కటే నిజమైంది. ఎగ్జిట్‌పోల్స్ పేరుతో న్యూసెన్స్, నాన్సెన్స్ క్రియేట్ చేసేవాళ్లకు చెప్తున్నాను. 3న మీ అంచనాలు తప్పని తేలితే తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్తారా?**

**- మంత్రి కేటీఆర్**



హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో 70కి పైగా స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించబోతున్నదని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టబోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు చూసి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహపడొద్దని, అవన్నీ కల్పితాలేనని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవడానికి క్యూ లైన్‌లోనే నిలబడి ఉన్నారని, పోలింగ్ పూర్తి కాకుండానే ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. 2018లోనూ ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు ఇచ్చారని, 5 ఎగ్జిట్‌పోల్స్‌లో ఒక్కటి మాత్రమే కరెక్ట్ అని, మిగిలిన నాలుగు తప్పేనని చెప్పారు. 2018లో బీఆర్ఎస్‌కు 48 సీట్లు వస్తాయని ఒక ఎగ్జిట్‌పోల్ చెప్తే, 50 సీట్లు గెలుస్తారని మరొకరు, 52 వస్తాయని ఇంకొకరు, 66 సీట్లు వస్తాయని వేరొకరు చెప్పారని, అవన్నీ తప్పయ్యాయని గుర్తు చేశారు. అప్పట్లో ఎగ్జిట్‌పోల్స్ తప్పని నిరూపిస్తూ బీఆర్ఎస్‌కు 88 సీట్లు వచ్చాయని గుర్తుచేశారు. బీఆర్ఎస్ 69-72 స్థానాల్లో విజయం సాధిస్తుందని తనకు కూడా ఒకరు ఎగ్జిట్‌పోల్స్ › 2వ పేజీలో

# 70.61%

## రాష్ట్రంలో భారీగా పోలింగ్

- గ్రామాలు, పట్టణాల్లో ఉత్సాహంగా పాల్గొన్న ఓటర్లు
- రాత్రి 7 దాటినా ఓటు కోసం బారులు తీరిన జనం
- చింతమడకలో ఓటేసిన ముఖ్యమంత్రి కేసీఆర్
- అత్యధికంగా మునుగోడులో 91.51% పోలింగ్
- అత్యల్పంగా యాకత్‌పురాలో 39.69% నమోదు
- ఓటెత్తని హైదరాబాదీలు.. నగరంలో 46.6 శాతమే
- కోడ్ ఉల్లంఘించిన రేవంత్.. బీఆర్ఎస్ ఫిర్యాదు
- ఒక ఎన్నికల అధికారి, ఇద్దరు ఓటర్ల మృతి
- తుది వివరాలు నేడు వెల్లడించనున్న ఈసీ

› 2



నాగార్జున సాగర్ డ్యామ్ 13వ గేట్ వద్ద ఆంధ్రా పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లు, ముళ్ల కంచె.. ఇవతలి వైపు తెలంగాణ పోలీసులు

› 5

# సాగర్‌పై రగడ

- పోలీసులతో వచ్చి ఏపీ అధికారుల దౌర్జన్యం
- డ్యామ్ సిబ్బందిపై దాడి.. కెమెరాలు ధ్వంసం
- 13వ గేటు వరకు ఆక్రమించి బారికేడ్ల ఏర్పాటు
- అక్రమంగా సాగర్ కుడికాల్వకు నీటి విడుదల
- డ్యాం కంట్రోల్‌పై కేఆర్ఎంబీ తక్షణమే జోక్యం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్






# ఎగ్జిట్ పోల్స్ ఊగిసలాట

- గందరగోళానికి తెరలేపిన సర్వేల అంచనా
- ఎవరికీ స్పష్టమైన ఆధిక్యతనివ్వని సంస్థలు
- బీఆర్ఎస్‌కు కొన్ని సర్వేల్లో క్లియర్ మెజార్టీ
- కాంగ్రెస్‌కు మ్యాజిక్ ఫిగర్‌పై సందిగ్ధత
- 2018 ఎన్నికల్లోనూ జనంనాడి పట్టని సర్వేలు
- బీఆర్ఎస్ గెలుపు అంచనాలో సంస్థల విఫలం
- ఈసారీ అలాంటి ఫలితాలేనంటున్న నిపుణులు
- ఐదు రాష్ట్రాల ఎగ్జిట్‌పోల్స్‌లో భిన్న దృశ్యం
- రాజస్థాన్‌లో బీజేపీ.. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్
- ఎంపీలో హోరాహోరీ.. మిజోరంలో హంగ్

***2018లో ఓటరునాడిని పట్టుకోవడంలో విఫలమైన సర్వే సంస్థలు.. ఈసారి ఎగ్జిట్‌పోల్‌తో గందరగోళానికి తెరతీశాయి. కొన్ని సంస్థలు బీఆర్ఎస్‌కు పూర్తి ఆధిక్యతను ప్రకటించగా, మరికొన్ని హంగ్ తప్పదన్నట్టుగా చూపాయి. జాతీయ సంస్థల సర్వేలో మధ్యప్రదేశ్, మిజోరంలోనూ అస్పష్ట చిత్రమే కనిపించింది. రాజస్థాన్‌లో బీజేపీ, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ రాబోతున్నట్టు అంచనా వేశాయి.***

› 6


